# కథ రాస్తే జాగ్రత్త




"నువ్వు నాకో సాయం చెయ్యాలి" అన్నాడు గోపాలం.

"ఏమిటి ? రాజు అడిగాడు.

"నేను కథలు రాద్దామనుకొంటున్నాను."

"పోదూ ! నీ జోకులూ, నువ్వూనూ"

"అదికాదు నిజంగానే నేను రాధను ప్రేమిస్తున్నాను. మరి రాధకు కథలంటే ఇష్టం. ఆ శంకరంగాడు లేడూ. వాడు కథలు రాస్తాడని వాడితోటే మాట్లాడుతుంది. నన్నో చీమనో, తెలుగు సినిమా మ్యూజిక్ డైరెక్టరునో, కథలు రాయని వాడినో చూసే టట్టు చూస్తుంది."

"ఇప్పుడు నన్నేం చెయ్యమంటావు" అడిగాడు రాజు.

"మరేం లేదు. నాకు సాహిత్యంలో అంతో ఇంతో అనుభవముంది. ఏమైనా ప్లాట్ చెప్తే కథ రాస్తాను." అన్నాడు.

"గోపాలం కాసేపు ఆలోచించాడు. "సరే చెప్తాను విను" అంటూ ప్రారంభించాడు.

సారస్వతపురంలో అవతారం అనే కుర్రాడొకడుండేవాడు. వాడు 'సరోజ' అనబడే అమ్మాయిని ప్రేమించాడు. ఆమెకు కథలంటే ఇష్టం అందుచేత ఆమె ప్రేమను పొందాలంటే కథలు రాయాలి కాబోలు అనుకున్నాడు అవతారం.

ఆ ఊర్లోనే సోమసుందరంగారనబడే రచయిత ఉన్నారని, కథలు రాసి రాసి ఆయన చేయి తిరిగిపోయిందని విన్నాడు. ఊరిబయట ఆయన అరుగు మీద కూచొని ఉండగా అవతారం ఆయన దగ్గరికి పోయి అదే పనిగా ఆయన చేతిని చూస్తున్నాడు.

అప్పుడు సోమసుందరంగారు అతడిని పలుకరించారు, "ఏమిటలా చూస్తున్నావు?" అని.

"మీరు చేయి తిరిగిన రచయిత అని విన్నాను. అందుకే మీ చేయి ఎంత తిరిగిందో చూస్తున్నాను" అన్నాడు అవతారం.

అతడి అమాయకత్వానికి సోమసుందరంగారికి జాలికలిగింది. అతడి భుజం మీద చెయ్యివేసి "నువ్వు కూడా కథలు రాద్దామనుకొంటున్నావా?" అని అడిగారు.

"నిజం పసికట్టారు సార్. మీ దగ్గర శిష్యరికం చేద్దామని వచ్చాను" అన్నాడు.

"ఇప్పటి వరకు ఏమైనా కథలు రాసేవా?" అని అడిగారు.

"లేదు. నిన్ననే ప్రారంభించాను. ఒక కథ సగం రాశాను. మిగతాది ఎలా రాయాలో తెలియడంలేదు" అన్నాడు అవతారం.

"ఎంతవరకు రాశావు?"

అవతారం చెప్పాడు "ఒక కాలేజీ ఉంది. అందులో ఒక అమ్మాయి, అబ్బాయి ఉన్నారు. ఇద్దరూ ప్రేమించుకుంటారు. తర్వాత ఏమిటి చెయ్యడం?"

అతని సందేహానికి సోమసుందరంగారు ఆశ్చర్యపోయారు. తననెప్పుడూ ఎవరూ ఇంత సూక్ష్మంగా, సూటిగా, ఇలాంటి ప్రశ్న వేయలేదు.

"ఏముంది, వాళ్ళిద్దరికీ పెళ్ళి చేసెయ్య" అన్నారాయన.

"నాకు కామెడీలు నచ్చవు. ట్రాజెడీలు రాస్తాను" అన్నాడు అవతారం.

"అయితే మూడు రకాలుగా రాయొచ్చు.

ఒకటి : ఇద్దరూ పెళ్ళిచేసుకొని విడాకులిచ్చుకుంటారు.

రెండు : పరిస్థితులు అనుకూలించక ఇద్దరు వేర్వేరు సంబంధాలు చేసుకొంటారు.

మూడు : ఇద్దరికీ పెళ్ళవదు. నదీ లేక సముద్రంలోదూకి ఆత్మహత్య చేసుకొంటారు."

ఈ సమస్య ఇంత తేలికగా పరిష్కరించినందుకు అవతారం ఆశ్చర్యపోయాడు. "ఈ మూడింటితోటే మూడు కథలు రాయొచ్చుగా." అన్నాడు.

"రాయొచ్చు." అన్నారు సోమసుందరంగారు.

"అయితే కథలు రాయడం నాకు వచ్చేసినట్టే వస్తాను." అని సెలవు పుచ్చుకొని వచ్చాడు అవతారం.

అతడు ఆరోజు నుండి వారంరోజుల వరకు సమాధిలో వుండిపోయాడు పది హేను కథలురాసి అన్నీ ఒకేరోజున

వేర్వేరు పత్రికలకు పంపించాడు. పది రోజులు అవన్నీ ప్రచురింపబడతాయన్న ధీమాతో తిరిగాడు. పదకొండో రోజున ఒక కథ తిరిగొచ్చింది. మిగతా పధ్నాలుగు కథలు ప్రచురితమవుతాయనుకున్నాడు. రెండు రోజులు పోయాక పదమూడు కథలు తిరిగొచ్చాయి. మిగిలిన ఆ ఒక్క కథ పడుతుందనుకున్నాడు. అదికూడ దారి తప్పకుండ మర్నాడు తిరిగొచ్చింది.

ఆ కథ అందుకొనే సమయానికి అవతారం నలుగురు రచయితలతో సాహితీచర్చ చేస్తున్నాడు. పోసుమాను కవరు అతడికి అందిచ్చి అతడి వైపు అదోలా చూశాడు. మళ్ళీ రోడ్డుమీద పోతున్న ఒక ఎద్దువైపు చూశాడు. చూసి వెళ్ళిపోయాడు.

అతడలా ఎందుకుచూశాడో మొదట అర్థంకాలేదు అవతారానికి. తర్వాత అర్థమైంది. "ఛీ! నాకూ, ఆ పశువుకూ తేడా ఏమిటి?" అనుకున్నాడు అవతారం.

ఇంతలో ఆ ఎద్దు 'అంబా' అని అరచింది దాంతో అవతారం 'అంబా' అనుకొంటూ పడిపోయాడు. ఎవరైనా ఏమైనా పలుకరిస్తే 'అంబా' అంటాడు తప్ప ఇంకోమాట మాట్లాడ్డం లేదు. చుట్టూ వున్న వారికందరికీ మతులు పోయాయి. "డాక్టరుని పిలుచుకురండి" అన్నారు సోమసుందరంగారు. ఒకాయన వెళ్ళి తీసుకొచ్చాడు. ఆ వైద్యుడు అవతారాన్ని అరగంటసేపు పరీక్షించి "ఈ కేసుకి నేను లాభంలేదు. పశువుల డాక్టరుకి చూపించండి ఎందుకైనా మంచిది" అన్నాడు.

పశువుల డాక్టరుగారు అతడిని చాలాసేపు పరీక్షించారు. "ఇతడి మెదడు దెబ్బతింది. అర్జంటుగా ఆపరేషన్ చెయ్యాలి. మీ దగ్గర సుత్తేమైనా ఉందా" అని చుట్టూ ఉన్నవారిని అడిగాడు.

"మా దగ్గిర కలాలు తప్ప ఇంకేమీ లేవు. మీకు కావాలంటే గొడ్డలి ఒకటి తెప్పించగలం. లేదా విప్లవ కవిత్వం చదవమంటే చదువుతాము" అన్నారు సోమసుందరంగారు.

దాంతో అవతారం హడలిపోయాడు. "వాళ్ళు బుర్ర బద్దలు కొట్టేటట్టున్నారు." అని భయపడాడు. దానికి తోడు, "గొడ్డలి తెప్పించండి." అన్నాడు పశువైద్యుడు

ఎవరూ చూడని సమయాన లేచి పారిపోయాడు అవతారం. ఆ ఊర్లో ఉండటం ఆరోగ్యానికి అంత మంచిది కాదనుకున్నాడు. ఏదో రైలు బెజవాడ వెళ్తూంటే అది ఎక్కేశాడు.

నెలరోజులు గడిచాయి. ఈ నెలరోజులూ బెజవాడలో ఎవరో బంధువులుంటే వాళ్ళింట్లో తలదాచుకున్నాడు అవతారం. ఒక రోజున పేపరు చూస్తూంటే ఆనందకరమూ, అంతకు మించి ఆశ్చర్యకరమైన ప్రకటన ఒకటి అతడి కంటబడింది. అదేమిటంటే మహారచయిత అవతారం గారికి ఘన సన్మానం జరుపబోతున్నారని. సన్మానం చేసే రోజుకూడా అందులో ప్రకటించారు. అంతేకాదు అవతారం ఫొటోకూడ వేశారు. "ఇదేమిటి? నాకు తెలియకుండా నేనెప్పుడు మహా రచ

యిత వయి పోయాను? కొంపతీసి కథ లన్నీ పడిపోయాయేమిటి ?"అనుకొంటూ సాహితీపురానికి ప్రయాణం కట్టాడు.

సోమసుందరంగారుఅతడు తిరిగొచ్చి నందుకు చాలా ఆనందించారు.

"నాకు సన్మానంఅని తిరిగొచ్చేశాను" అన్నాడు.

"మళ్లీ వెళ్ళిపోకు, సన్మానం నీకు కాదు, 'అవతారం' అని ఒక మహారచ యిత ఉన్నాడులే ఆయనకు. కాకపోతే మీ యిద్దరి పేర్లూ ఒకటవడంవల్ల 'కన బడుటలేదు.'అన్న శీర్షిక క్రింద ఆయన ఫోటో 'సన్మానం' శీర్షిక క్రింద నీ ఫోటో పత్రికలవాళ్ళు పొరపాటున వేశారు. సవరణ మర్నాడు పేపర్లో పడింది, బహుశా నువ్వు చూసుండవు" అన్నారు.

అవతారం గుండె లబోదిబోమని మొత్తుకుంది "సరోజా..." అన్నాడు బాధగా, జాలిగా

సోమసుందరంగారు అప్పుడు అడి గారు "నువ్వు సరోజ అనే అమ్మాయిని ప్రేమిస్తున్నావా?"

"అవును." అన్నాడు అవతారం.

"ఆమె కోసమే కథలురాస్తున్నావా?"

"అవును."

"ఆమె నిన్ను ప్రేమిస్తుందా ?"

"తెలీదు."

"ఆమె నిన్ను ప్రేమిస్తే కథలు రాయడం, ఇలా పారిపోవడం మానే స్తావా ?"

"మానేస్తాను." అన్నాడు అవతారం.

ఆమె ఎడ్రెసు, మిగతా వివరాలు అన్నీ అడిగి తెలుసుకున్నారు సోమ సుందరంగారు.

ఆరోజు మరో ముగ్గురు రచయిత లను వెంటేసుకొని సరోజ వద్దకు వెళ్ళారు. ఆమె వాళ్ళకు అతిథి మర్యా దలు బాగానేచేసింది. కూచోబెట్టి కాఫీ ఇచ్చింది, తాగడం పూర్తయ్యాక "నీకు అవతారంమీద ఎలాటి అభిప్రాయ ముంది?" అని అడిగారు సోమసుందరం గారు.

"మంచి అభిప్రాయమే." అంది సరోజ.

"అయితేవిను. నువ్వు అతడినిప్రేమి స్తున్నావో లేదో మాకు తెలీదు. కాని అతడు నిన్ను ప్రేమించి, నీ ప్రేమను పొందలేనను కొని జీవితంలో వైరాగ్యం అనుభవిస్తున్నాడు అంతేకాదు. కథలు రాయడం ప్రారంభించాడు. అవన్నీ మాములు కథలు కాదు. మాహాట్రాజె డీలు. చదివితే కన్నీరు కథవలై కారు తుంది. కాల్వలై పారుతుంది. తనే స్వయంగా ప్రచురణ సంస్థ ఒకటి పెట్టి

కథలు దేశం మీదికి వదుల్తారట.
ప్పుడు ఆ కథ చదివిన జనాలందరూ
మవుతారో ఆలోచించు. పనులు జరగక
కే దేశం ఏమవుతుందో ఆలోచించు.
కథలు చదివిన మత్స్యేమవుతావో ఆలో
ంచు. దానికంతటికీ కారణం నువ్వే
ని నీ అంతరాత్మ పెట్టే ఘోష నువ్వు
రించగలవా? సమాధానం చెప్పు"
న్నారు ఆవేశంగా,

ఆమె తెల్లబోయి అంది. "నా కోసం
తరు కథలు రాయడంవంటి సాహసం
సాధని నేనూహించలేను. మీ రతనికి
చ్చజెప్పి కథలు రాయడం మాన్పిం
ండి. నేను అతనిని ప్రేమిస్తున్నానని
ప్పండి."

సోమసుందరంగారు చిరునవ్వు
వ్వారు. "చెప్తాను" అంటూ వచ్చేశారు.

తర్వాత అవతారం కథలు రాయడం
మానేశాడు. సరోజను పెళ్ళిచేసు
కొన్నాడు.

* * *

"ఈ కథరాయి." అన్నాడు రాజా.

"నేను రాయదల్చుకో లేదు." అన్నాడు
గోపాలం.

"మరేమిటి చేస్తావు?"

"రాధకు 'లవ్ లెటర్' రాస్తాను."

"ఏమని?"

"నన్ను ప్రేమిస్తావా? లేదా కథల
రాయమంటావా' అని" అంటూ వెళ్ళి
పోయాడు.

---

## చందా వివరాలు

| | |
|---|---|
| విడి ప్రతి | రు. 2-00 |
| సంవత్సర చందా | 25-00 |
| (ఆగస్టు 15 సంచిక విడి ప్రతి 3-00) | |
| సంక్రాంతి స్పెషల్ | 5-00 |
| మొత్తంగా | 30-00 |

## అనామిక ప్రకటన రేట్లు

| | |
|---|---|
| కవరు పేజి | రు. 300-00 |
| 2 & 3 కవరు పేజీలు | 250-00 |
| ఓపెనింగ్ | 250-00 |
| పూర్తి పేజి | 200-00 |
| పేజీలో సగం | 100-00 |

**"అనామిక" అన్ని హిగ్గిన్ బాదమ్సు, రైల్వే బుక్ స్టాల్సులోను దొరుకుతుంది.**